ఆదిలాబాద్-మంచిర్యాల
తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
శుక్రవారం 15 నవంబర్ 2024 , పేజీలు 07



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో
### ఏసీ లో మంటలు స్పెషల్ రూమ్ దగ్ధం



**బెల్లంపల్లి, నవంబర్ 14, సూర్యా మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో గురువారం స్పెషల్ వార్డులో ఒక రూమ్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఏసి లో మంటలు చెలరేగాయి. గమనించిన వైద్య సిబ్బంది బెల్లంపల్లి లోని ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. లేకపోతే పక్కనే ఉన్న మరికొన్ని గదులకు మంటలు వ్యాపించి ఉంటే మరింత నష్టం జరిగి ఉండేది. ఈ సంఘటనలో ఏ సీ తో పాటు పై సీలింగ్ పూర్తిగా కాలి బూదిదయ్యాయి. ఈ సంఘటనలో గదిలో ఒక బెడ్ పూర్తిగా ,మరొక బెడ్ పాక్షికంగా కాలిపోయింది. ఈ ఘటనతో దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని అధికారులు పేర్కొన్నారు. విషయం తెలుసు కున్న బెల్లంపల్లి ఏరియా జీ ఎం శ్రీనివాస్ ,ఎస్ వో టూ జీఎం ఆసుపత్రి డీ వై సీఎంవో మధుకుమార్ పరిశీలించారు. పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు జీఎం తెలిపారు.

---

# బాలల హక్కులను కాపాడుదాం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 14 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**


బాలల హక్కులను సమిష్టిగా కాపాడుదామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మాజీ దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జిల్లా మహిళా,



సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకలకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని,బాల్యం చాలా అమూల్యమైనదని అన్నారు. బాలలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం అలవర్చాలని, సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని,దేశ భవిష్యత్తు అని,బాలల సంక్షేమం,సంరక్షణకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ సందర్భంగా బాలలు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. అనంతరం ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు వివిధ పాఠశాలలను నిర్వహించిన పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, ఆసిఫాబాద్ సి. డి. పి. ఓ. సాదియా రుక్సానా, బాల రక్షక్ భవన్ సిబ్బంది, సఖి సిబ్బంది, సూపర్వైజర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# పిల్లలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ
## పూర్తి స్థాయిలో జరగాలి








- మైక్రో యాక్షన్ ప్లాన్ అమలు
- సరైన రీతిలో టీకాలు అందజేత
- పిల్లలకు పుట్టినప్పటి నుండి అందించవలసిన టీకాలను కోల్డ్ చైన్ సిస్టమ్స్ లాగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2 లో

---

చదువుతో పాటు

# క్రీడా రంగాల్లో రాణించాలి

- కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలి
- జోనల్ స్థాయి క్రీడాపోటీల ముగింపు ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

2 లో



---

ఆరోగ్య పాఠశాలను

# ప్రారంభించిన

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాదు,14నవంబర్,సూర్య మేజర్ న్యూస్**



బాలల దినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం జిల్లా పాలనాధికారి రాజర్షిషా రూపకల్పనలో రాష్ట్రంలోనే జిల్లాలో తొలిసారిగా ఆరోగ్య పాఠశాలల ప్రారంభోత్సవం చేశారు. తాంసి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రు చిత్ర పటానికి పూల మాల వేసి, జ్యోతిప్రజ్వలన గావించి ఆరోగ్య పాఠశాలను ప్రారంభించారు. జిల్లా పాలనాధికారి నేతృత్వం లో శ్రీకారం చుట్టిన




ఈ కార్యక్రమం జిల్లాల్లోని అన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసేందుకు,విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, సామాజిక నైపుణ్యాలు పెంపొందించడం కోసం రూపొందించిన కార్యక్రమమే ఆరోగ్య పాఠశాల. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఈ రోజు నవంబర్ 14 వ తేదీ నుండి అన్ని ఉన్నత పాఠశాలల్లో, కెజిబివి,, ఇంటర్ కళాశాలల్లో ప్రారంభించడం జరిగిందనీ, ఒక్కో వారం ఒక్కో అంశాన్ని అమలు చేయనున్నారనీ, మిగితా...2లో

---

# వసతి గృహం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 14 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని నర్సింగ్ కళాశాల విద్యార్థినుల కొరకు వసతి కల్పించేందుకు చేపట్టిన వసతి గృహం పనులను త్వరితగతిన పూర్తి చేసి అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో పాత కలెక్టరేట్ వై. టి. సి. భవనంలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు వసతి గృహం ఏర్పాటు కొరకు చేపట్టిన పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక





సంస్థలు) దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలని తెలిపారు. భవన మరమ్మత్తులు, మూత్రశాలలు ఇతర పనులను వెంటనే పూర్తి చేసి నర్సింగ్ కళాశాల కొరకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలుతీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్,ఇంజనీరింగ్విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 15 నవంబర్ 2024

## పిల్లలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తి స్థాయిలో జరగాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,14నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

పుట్టినప్పటి నుండి పిల్లలకు అందించవలసిన వ్యాక్సినేషన్లను పూర్తి స్థాయిలో అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల



భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.హరీశ్రజ్తో కలిసి మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల వైద్యాధికారులు, సూపర్వైజర్లకు టీకాల కార్యక్రమం మైక్రో యాక్షన్ ప్లాన్ అమలు, సరైన రీతిలో టీకాలు అందజేత అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు పుట్టినప్పటి నుండి అందించవలసిన టీకాలను కోల్డ్ చైన్ సిస్టమ్స్ నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా శిక్షణ పొందాలని తెలిపారు.పోలియో, మసూచి లాంటి ఎన్నో వ్యాధులను వ్యాక్సినేషన్ ద్వారా నిర్మూలించడం జరిగిందని, పిల్లలకు పుట్టినప్పటి నుండి ఓరల్ పోలియో వ్యాక్సిన్, డి.పి.టి., బి.పి.టి.,మీజిల్స్,రూబెల్లా,హెపటైటిస్-బి ఇవ్వడం జరుగుతుందని, బర్త్ ప్లానింగ్లో వ్యాక్సిన్ ఎక్కడ తీసుకోవాలనే వివరాలను తెలియజేయాలని, సక్రమంగా అందించాలని తెలిపారు.కోల్డ్ చైన్ సిస్టమ్లో ఎలాంటి పొరపాట్లు చేయరాదని,ఐ.ఎల్.ఆర్. డీ ఫ్రీజర్ను ఫార్మాసిస్టులు, స్టాఫ్ నర్సులు సక్రమంగా నిర్వహించాలని, డి.పి.టి. డోస్ 5 సం.లకు, 10 సం.లకు, 16 సం.లకు పాఠశాల ఆవరణలో అందజేయాలని, యువిన్ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలని, హెచ్.ఎం.ఐ.ఎస్. లో అందజేసిన వ్యాక్సిన్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో ప్రతి బుధవారం, గ్రామాలలో ప్రతి శనివారం వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టాలని, పిల్లల వివరాలను ముందే తెలుసుకొని జాబితా ప్రకారం 100 శాతం వ్యాక్సిన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి వ్యాధుల నుండి దూరం చేయడానికి వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లా ఇమ్యూనేషన్ అధికారి డా. అనిత, వైద్య-ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డా. సుధాకర్ నాయక్, డబ్ల్యు, హెచ్.ఓ. కన్సల్టెంట్ డాక్టర్ అతుల్, రాష్ట్ర బృందం నుండి డా. జ్యోత్స్న, డా. మురారి దేవిడ్లు వైద్యులకు, సిబ్బందికి టీకాలు, నిల్వలు, క్యారియర్ల నిర్వహణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాక్సిన్పై తీసుకుంటున్న జాగ్రత్తలపై శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో డి.పి.హెచ్.ఎన్. పద్మ, డి.పి.ఓ. ప్రశాంతి, సి.హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**జన్నారం, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్వయంపాలన దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇందన్ పెల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అలాంటి పౌరులు దేశానికి ఎంతో అవసరం అన్నారు. ఈ సందర్భంగా బోధనల్లో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ గౌడ్, ఇంధన్ పల్లి శిక్షణ అధికారి రవి, బీట్ అధికారి ముజీబుద్దీన్, పాఠశాల ఇన్చార్జి తిరుపతి గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్య పాఠశాల ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మొదటి పేజీ తరువాయి...

4 వారాల పాటు నిర్వహించే ఈ కార్యక్రమలో ప్రతి సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి మంగళవారం పోషకాహారం పై అవగాహన ,ప్రతి బుధవారం ఒత్తిడి నివారించుకునే మార్గాలు, ప్రతి గురువారం డ్రగ్స్ కు దూరంగా ఉండడం, ప్రతి శు క్రవారం కాలానుగత వ్యాధుల నివారణ, ప్రతి శనివారం వ్యక్తిత్వ వికాసం ఆరు సూత్రాల పై





విద్యార్థులకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గురువారం ఈ రోజు డ్రగ్స్, మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని రేపటి భావిభారత పౌరులు మీరేనని, చెడువ్యాసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండి , ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, చదువులో రానిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకొని ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని తెలియజేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విద్యా నైపుణ్యాలను సాధించగలరని అందుకోసం ఈ కార్యక్రమం దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, మలేరియా అధికారి శ్రీధర్, పిహెచ్సి. మెడికల్ ఆఫీసర్ శ్రావ్య వాణి,ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వేల రూపాయలతో స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు కట్టించి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు

**బెల్లంపల్లి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లిలోని ఆంధ్ర బ్యాంక్, ఎమ్మార్వో కార్యాలయం ముందున్న నిరుపయోగం లేని మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడగలరని ఎంసిపిఐ (యూ) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. బెల్లంపల్లి కొత్త బస్టాండ్ ఎం సిపిఐ పార్టీ ఆఫీసులో పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకు మరియు ఎమ్మార్వో కార్యాలయం ముందు వున్న మరుగుదొడ్లు నీటి సౌకర్యం లేక దానిని వాడకం లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.




ఆంధ్ర బ్యాంకు ముందున్న స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు కొన్ని వేల రూపాయలతో కట్టించి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఆంధ్ర బ్యాంకు ముందు స్వచ్ఛభారత్ బాత్రూంలో దగ్గర బోర్ కలెక్షన్ వేయించి బాత్రూంలు వాడకపోవడం అనేది చాలా వింతగా విచిత్రంగా ఉంది. బెల్లంపల్లి పట్టణానికి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు వివిధ మండలాల నుండి బజార్ ఏరియా దుకాణ సముదాయాలకు మరియు ఆంధ్ర బ్యాంకులకు చాలామంది వస్తూ ఉంటారు పోతూ ఉంటారు. వేరే ఇతర పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు ముఖ్యంగా ఆడవారికి బాత్రూం వెళ్దామంటే చాలా ఇబ్బందికరంగా మారింది. ప్రజలకు అందుబాటులో ఉన్న దుకాణ సముదాయాలకు అందుబాటులో ఉన్న బాత్రూంలను వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేపించగలరని ఎంసీపీఐయు పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు.

### చదువుతో పాటు

## క్రీడా రంగాల్లో రాణించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**ముధోల్ నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

చదువుతోపాటు విద్యార్థులు క్రీడా రంగాల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.గురువారం ముధోల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ 2024-25, క్రీడా పోటీల ముగింపు ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహాత్మా గాంధీ, జవహల్ లాల్ నెహ్రూ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారుల గౌరవవందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. నవంబర్ 14, బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, హాకీ వంటి తనకు ఇష్టమైన ఆటలు ఆడాలని, క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎదిగేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో క్రీడలను ప్రోత్సహించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, అవసరమైన అన్ని వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు, కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. అనంతరం జోనల్ స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను కలెక్టర్ బహుమతులను అందజేశారు. అనంతరం కలెక్టర్, అధికారులను కళాశాల ఉద్యోగులు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు. అంతకుముందు దేశభక్తి గీతాలపై విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిఎచ్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అనందరావు పటేల్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్, అధికారులు, పిఈటి లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**సిరికొండ నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల లో పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్యాంకర్లు వార్షిక రుణ లక్ష్యాలను సాధించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 14 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక లక్ష్యాలను సాధించే దిశగా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ




సమన్వయకర్త సుర్జిత్ కార్తికేయన్, ఎస్. ఎల్. బి. సి. కన్వీనర్ శ్రీహరి లతో కలిసి ద్వితీయ త్రైమాసిక సమావేశానికి హాజరై బ్యాంకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన రుణ లక్ష్యాన్ని సాధించే దిశగా బ్యాంకర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజీలు 100 శాతం పూర్తి చేసే విధంగా బ్యాంకర్లు, సెర్ఫ్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ముద్ర, స్టార్టప్ ఇండియా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి కల్పించే విధంగా రుణ మంజూరుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్పొరేషన్, గిరిజన సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలలో రాయితీ నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని, అసంఘటిత రంగాల వారు ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి బ్యాంకు శాఖలు 4 నాలుగు గ్రామాలను దత్తత తీసుకోవాలని, ఆయా గ్రామాలలో ఆర్థిక అక్షరాస్యత కల్పన పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాల లక్ష్యం 1 వేయి 621 కోట్ల రూపాయలు కాక ఇప్పటి వరకు 929 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, మిగిలిన లక్ష్యాన్ని ఆర్థిక సంవత్సరం లోగా పూర్తి చేయాలని తెలిపారు. నాబార్డు క్రింద రైతులకు డైరీ ఫామ్ లు, చేపల పెంపకం ఇతర ప్రత్యామ్నాయ ఆదాయం వైపు ఆకర్షించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నందున అర్హులైన లబ్ధిదారులకు ఆయా పథకాల ఫలాలు అందే విధంగా జిల్లాలో అమలుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజియన్ అధికారులు, లీడ్ డిస్టిక్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, బ్యాంకు మేనేజర్లు, సెర్ఫ్, **మెప్మా అధికారులు, డి. డి. ఎం. లు తదితరులు పాల్గొన్నారు.**

### సైబర్ క్రైమ్స్ పై విద్యార్థులు

## అవగాహన కలిగి ఉండాలి

### -ఎస్సై సాయి కుమార్

**పెంబి, నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్:**

సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పెంబి ఎస్సై సాయి కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో పాల్గొని విద్యార్థులకు నార్కోటిక్స్, గంజాయి వల్ల కలిగే నష్టంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## సిరికొండ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సిరికొండ నవంబర్ 11 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని నారాయణ పూర్ రాజుల్ గూడ తదితర గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించారు. ముందుగా గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



అనంతరం గ్రామంలో రచ్చబండ వద్ద కూర్చొని గ్రామస్తులతో ముచ్చటించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 20 సంవత్సరాల కింద మీ గ్రామానికి రోడ్డు రావాలని టెంటు వేసి ధర్నా చేసి రోడ్డు వేయించానని గుర్తుచేశారు మీ అందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయ్యానని తప్పకుండా గ్రామంలో అన్ని వసతులు కల్పించే బాధ్యత నాది అని తెలిపారు. గ్రామస్తులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం రాజుల్ గూడ గ్రామంలో పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దారిన పూలు జల్లుతూ స్వచ్ఛందంగా సమస్యలు తెలుసుకోవడానికి విచ్చేసిన ఎమ్మెల్యే గ్రామస్తూలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో గల హనుమాన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. హనుమాన్ ఆలయం వద్ద గ్రామస్తులతో కూర్చొని నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేర్చుకుంటానని అన్నారు. ఎవరికి హాని జరగకుండా తొందరలోనే వాటర్ ప్లాంట్ నిర్మిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పెంటన్న, ఏక్బాల్, చందు, రోహిదాస్, సూర్యకాంత్, కృష్ణ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్దులకుంట పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**సోన్,నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

భారత మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా సోన్ మండలం సిద్దులకుంట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు.ప్రధానోపాధ్యాయినిగా విద్యార్థి సంపద,పీయిటీ గా పవన్ కుమార్,కర్మచారి గా భూమేశ్ వ్యవహరించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణపూర్‌లోని తవక్కల్ పాఠశాలలో పండిట్ జవహర్ లాల్ జన్మ దినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలలో చిన్న పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఫ్యాన్సీ, దేశ నాయకుల వేషధారణ లో అందరిని అలరించారు. అనంతరం విద్యార్థులకు డాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తవక్కల్ విద్యా సంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొని విద్యార్థులకు బాలల దినోత్సవం, పండిట్ జవహర్ లాల్ నెహ్రు గొప్పతనాన్ని వివరించారు. వారం రోజుల నుంచి తమ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓడిన విద్యార్థులు బాధ పడకుండా ఇంకా కష్టపడి ముమ్ముందు మంచి విజయాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా బొగ్గు నాణ్యతా వారోత్సవాలు

**మందమర్రి నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు-2024 కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా ఇన్చార్జి జిఎం విజయ్ ప్రసాద్ హాజరై నాణ్యత జెండాను ఆవిష్కరించి, బొగ్గు నాణ్యత ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ నవంబర్ 14 నుండి 20 వ తారీకు వరకు సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సారధ్యంలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆధారిత పరిశ్రమలకు నాణ్యమైన బొగ్గు అందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణిలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధించి మార్కెట్లో పోటీని తట్టుకుని నిలబడాలని, సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు గత 134 సంవత్సరాలుగా నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తూ, దేశ ఆర్థిక ప్రగతిలో సింగరేణి సంస్థ సుస్థిర స్థానం సంపాదించుకుందని అన్నారు. ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. సంస్థ మనుగడ, పురోభివృద్ధి, సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు ఉత్పత్తి అయిన వస్తు నాణ్యతపై ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో సంభవించిన మార్పుల ఫలితంగా యావత్ భారతదేశం ఒకే పంపిణీ వ్యవస్థ కిందకు రావడం జరిగిందని, తక్కువ ధరకు విద్యుత్ ఉత్పత్తి చేసే సంస్థలకే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్యుత్ సంస్థల పురోగతి నాణ్యమైన బొగ్గు పైన ఆధారపడి ఉందని, వినియోగదారుడి మనుగడ పైనే బొగ్గు సంస్థల అభివృద్ధి ఆధారపడి ఉందని దీనిని గుర్తుంచుకోవాలని కోరారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణియుడు తన వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం మన కర్తవ్యం గా భావించాలని సూచించారు. నాణ్యమైన బొగ్గు సరఫరా ద్వారా తక్కువ ధరకే విద్యుత్ ఉత్పాదకత సాధ్యం అవుతుందని తద్వారా వినియోగదారులపై ఆర్థిక భారం తగ్గి లబ్ధి చేకూరుతుందని, నాణ్యత ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరి సలేంద్ర సత్యనారాయణ, క్వాలిటీ ఇంచార్జ్ అధికారి వెంకటరెడ్డి, ఏఐటీయుసీ జిఎం కార్యాలయ పిట్ సెక్రటరీ సాంబశివరెడ్డి, డివైపిఎం ఎండి ఆసిఫ్, అన్ని డిపార్ట్ మెంట్ల హెచ్ఓడిలు, కార్యాలయ సిబ్బంది, క్వాలిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఎన్నిక

**గుడిహత్నూర్, నవంబర్ 14సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ నూతన పలవార్గాన్ని గురువారం సభ్యులను ఎన్నుకున్నారు. డి.ఎస్.స్పి గుడిహత్నూర్, మండల అధ్యక్షుడు బడుగు రాజేశ్వర్ మహారాజ్ ఉపాధ్యక్షుడు కొత్తూరి రాజు మహారాజ్, రమేష్ మహారాజ్, కార్యదర్శి కనుగుంట్ల జగదీష్ మహారాజ్ కోశాధికారి కొత్తూరి రవి మహారాజ్ ను ధర్మ సమాజ్ జిల్లా అధ్యక్షుడు గణేష్ మహారాజ్ మండల డిఎస్పి ఎన్నికల ఇంచార్జ్ వెంకటేష్ మహారాజ్ ఆధ్వర్యంలోఏకగ్రీవంగా ఎన్నుకున్నారు డీఎస్పీ మండల అధ్యక్షుడు బడుగు రాజేశ్వర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇచ్చిన జిల్లా రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో దోమకొండ రాకేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ అక్షర లో ఘనంగా బాలల దినోత్సవం

### - ఫుడ్ ఫేస్ట్ నిర్వహించిన చిన్నారులు

**ముథోల్,నవంబర్14,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముథోల్ లోని శ్రీ అక్షర పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల సందడి నెలకొంది.




విద్యార్థులు చాచా నెహ్రూ వేష కారణాలో వచ్చి ఒకరినొకరు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులు పిల్లల దినోత్సవం పురస్కరించుకొని ఉపన్యాసాలు వ్యాసరచన పోటీలలో పాల్గొని బహుమతులను అందుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులు ఫుడ్ ఫేస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించి రకరకాల రుచులు కలిగినటువంటి ఆహార పదార్థాలను తీసుకొచ్చి పాఠశాల ఆవరణలో ప్రదర్శించడంతో పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోషకులు వాటిని తమ సొంత డబ్బులతో కొనుగోలు చేసి కమ్మని రుచులను ఆనందించారు. విద్యార్థులు రెండు రోజులు ముందు నుంచి తినుబండారాలను తయారు చేయడంలో నిమగ్నమై బాలల దినోత్సవం రోజున పాఠశాలలో అందరితో ఈ పదార్థాలను పంచడం వల్ల వారిలో కొత్త ఉత్సాహాన్ని ఏర్పడింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ భారత మొట్టమొదటి ప్రధానమంత్రి నెహ్రూ చిన్నపిల్లలను చాలా ఇష్టపడే వాళ్ళది అందుకనే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్ అకాడమిక ఇంచార్జ్ స్వప్నగంధ శర్మ ఇన్చార్జ్ మధు షిండే ఉపాధ్యాయులు సంతోష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహా దినోత్సవ ర్యాలీ

**భైంసా టౌన్,నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించారు.భైంసా ఏరియా ఆస్పత్రి ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ ముఖేష్ మాట్లాడుతూ మధుమేహ వ్యాధి ఇప్పటికే ప్రతి ఐదుగురిలో ఒకరికి ఉందని,కావున ప్రతి గురువారం ప్రభుత్వాసుపత్రిలో బిపి,షుగర్ సంబంధిత వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వబడుతుందని తెలిపారు.అనంతరం భైంసా పట్టణ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కాశీనాథ్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.తదనంతరం భైంసా పట్టణంలోని ఏపీ నగర్ కాలనీలోని పాఠశాల నుండి ర్యాలీని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆడేల్లు,ప్రముఖ ఆయుర్వేద వైద్యులు గణేష్ ప్రారంభించారు.ఈ ర్యాలీ ద్వారా విద్యార్థులు వీధులలో తిరుగుతూ మధుమేహం, చికున్ గున్యా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి ఉచితంగా బీపీ,షుగర్ పరీక్షలను నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ఉద్యానవనంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య భారతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,కాలనీవాసులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ పాఠశాలల్లో

## మిడ్ డే మీల్స్ కు నిధులు పెంచాలి

### - ఎంఈవో కు ఎస్ ఎఫ్ ఐ వినతి

**బెల్లంపల్లి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ స్కూళ్లలో మధ్యాహ్నం విద్యార్థులకు అందిస్తున్న



మధ్యాహ్న భోజన పథకానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్ అధ్యర్యంలో బెల్లంపల్లి ఎంఈవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్‌తో కలిసి శ్రీకాంత్ మాట్లాడారు. సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు మెస్ చార్జీలు పెంచిన ప్రభుత్యం మిడ్డే మీల్స్ కు నిధులు పెంచక పోవడం హర్షనీయమన్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలలతో పాటు సంక్షేమ హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులు కూడా మధ్యాహ్నం భోజనం చేస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలంటే మధ్యాహ్న భోజననానికి కూడా నిధులు పెంచాలి అదేవిధంగా మధ్యాహ్న భోజనంలో అందిస్తున్నటువంటి కోడి గుడ్లు ప్రభుత్వం నుంచి ఐదు రూపాయలు మాత్రమే వస్తున్నాయి కానీ బయట కొనాలంటే ఏడు రూపాయలు ధర ఉందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు అన్ని పెరిగినందున నాణ్యమైన భోజనం అందించాలంటే నిధులు పెంచడమే పరిష్కారమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మిడ్ డే మిల్స్ నిధులు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లిలో డయాబెటిస్ డే

## సందర్భంగా టూ కే రన్

**బెల్లంపల్లి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ డయాబెటిస్ డే (మధుమేహ వ్యాధి) సందర్భంగా బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం టూ కే రన్ నిర్వహించారు. మధుమేహ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఈ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు వ్యాయామం, వాకింగ్ తప్పనిసరి చేయాలంటూ నినాదాలు చేశారు. బాలగంగాధర్ తిలక్ సింగరేణి క్రీడ మైదానం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పాత బస్టాండ్ ,బజార్ ఏరియా, కాంటా చౌరస్తా ,పాత జిఎం కార్యాలయం చౌరస్తా మీదుగా నెంబర్ టు క్రీడా మైదానం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కట్కూరి సత్యనారాయణ,సెక్రెటరీ పైడా కుల రాజన్న లు మాట్లాడారు. అతి పెద్ద ప్రమాదకరమైన వ్యాధి షుగర్ వ్యాధి అని దేశంలో 7.7 కోట్ల మంది ప్రజలు వ్యాధితో బాధపడుతురన్నారు. దేశంలో ప్రతి ఇద్దరిలో ఒకరికి టైప్ 2 మధుమేహ సమస్యతో బాధపడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి చైర్మన్ వినోద్ కుమార్, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కజ్జం రమేష్ ,క్లబ్ కోశాధికారి ఎర్ర ఆదర్శ వర్ధన్ రాజు, లయన్స్ క్లబ్ సీనియర్ ప్రతినిధులు ఎం కేశవరావు, డి శ్రీధర్ స్వామి, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ డికొండ రాజలింగు, సింగరేణి లైన్స్ క్లబ్ సెక్రటరీ వంగల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.




### ఎయిమ్స్ పాఠశాలలో

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**శ్రీరాంపూర్, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఎయిమ్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లల ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మైదం




రామకృష్ణ మాట్లాడుతూ, భారతదేశ అభ్యున్నతికి ఎంతగానో సేవలందించిన దేశ మొదటి ప్రధాని అయిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు, పిల్లల పట్ల ఆయనకు ఉన్న అమితమైన ప్రేమ, గౌరవం తో ఆయన పుట్టిన రోజును, బాలల దినోత్సవంగా నవంబర్ 14వ తేదీన చిల్డ్రన్స్ డే ను జరుపుకుంటున్నాం అని అన్నారు. బాలలు సక్రమమైన మార్గంలో పెరగడానికి, వారి అందమైన బాల్యం ఆహ్లాదంగా, ఆనందంగా కొనసాగడానికి బాలల దినోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుందని,ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వంటబట్టించుకుని దేశం గర్వపడే భావి భారత పౌరులుగా బాలలు ఎదుగాలని,నేటి బాలలే రేపటి పౌరులని, బాలలందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ తూడి రమణ రెడ్డి , కోరెపు రాజు , టీచరులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### నస్పూర్ శ్రీ కృష్ణవేణి వేణి హై స్కూల్‌లో

నస్పూర్ మున్సిపాలిటీ విద్యానగర్ పరిధి శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో 14 నవంబర్ బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఎస్సె రైటింగ్, ఎలక్ట్రిషన్, డ్రాయింగ్ కాంపిటీషన్, వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న మాట్లాడుతూ, పండిట్ జవహర్లాల్ నెహ్రూ గురించి వారు చేసిన సేవను గురించి, భారతదేశం భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఒక న్యాయవాదిగా, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రథమ ప్రధానమంత్రిగా దేశాభివృద్ధికి పాటిపడినారు. విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచడానికి అనేక కృషి చేశారు. చిల్డ్రన్స్ అంటే చాలా ఇష్టం అందుకే, విద్యార్థులు చాచా నెహ్రూ అని పిలిచేవారు. కాంపిటీషన్ పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాణ్యమైన బొగ్గు అందించడమే లక్ష్యం

**శ్రీరాంపూర్, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

బొగ్గు నాణ్యత వారోత్సవాల సందర్భంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో, బొగ్గు నాణ్యత పథకావిష్కరణ ను ఎస్ ఓ టుజిఎం.సత్యనారాయణ గురువారం నిర్వహించినారు. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, అందరితో బొగ్గు నాణ్యత ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఓ ఎస్ డి సుబ్రహ్మణ్యం హాజరైనారు.అనంతరం ఎస్ఓ2జిఎం ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలని నాణ్యత ప్రగతికి ప్రామాణికమని, నాణ్యత పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ప్రస్తుత పోటీ మార్కెట్లలో విదేశాల నుండి దిగుమతి అవుతున్న నాణ్యమైన బొగ్గుకు, దీటుగా సింగరేణి కాంగ్రెస్ కమిటీ లిమిటెడ్ సమస్త కూడా, తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను, మరింత మెరుగుపరుచుకుంటుందని చెప్పారు. నాణ్యమైన బొగ్గు రవాణా చేసేటప్పుడు, ఈ సమస్త అభివృద్ధి బాటలో నడుస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల,14నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

బాలబాలికలను సన్మార్గంలో నడిపిస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని బాలసదనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా మహిళ, శిశు సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణితో కలిసి హాజరై కేక్ కట్ చేసి పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జవహర్లాల్ నెహ్రూ అనాడు దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో భాగంగా అనేక వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేసి దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. అభివృద్ధిలో నేటి భారతదేశం ప్రపంచంలోని అన్ని దేశాలతో పోటీ పడుతూ ఉన్నత స్థానంలో నిలుస్తుందని అన్నారు. జవహర్లాల్ నెహ్రూ పిల్లల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించే దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేవారని, నెహ్రూ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ బాలల దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. పిల్లలు ఏకాగ్రతతో చదువులో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా కృషి చేయాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల సమస్యలపై పర్యవేక్షిస్తూ పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం పిల్లలకు ఆట వస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆనంద్, బాలసదనం పర్యవేక్షకులుఇందిర,సంబంధితఅధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులకు ప్రోత్సాహంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### - మంచిర్యాల డీఈవో యాదయ్య

**జన్నారం, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

ఉపాధ్యాయుల కృషి తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అని మంచిర్యాల డిఈఓ యాదయ్య అన్నారు. గురువారం గురువారం జన్నారం మండలం కలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ అనేక మౌలిక వసతులకు సమకూరుస్తుందని,ప్రతి పాఠశాలలో సరిపోయే ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఎనలేని కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రతినెల మూడవ శనివారం రోజు పీటీఎం సమావేశాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించబడుతున్నాయని అన్నారు. కానీ ఈ నెలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా బడి ఈడు గల పిల్లలందరినీ బడిలోనే ఉండాలని, విద్యార్థులు ప్రతిరోజు బడికి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిసవుతున్నారని, దీనితో చాలా నష్టాలు జరుగుతున్నాయని, ఇందుకోసం ప్రతి పేరెంటు ఇంటి వద్ద విద్యార్థులకు మొబైల్ ఫోన్స్ ఇవ్వకూడదని అన్నారు. అనంతరం జిల్లా పిటిఏం పర్యవేక్షణ అధికారి చౌదరి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని కలమడుగు పాఠశాలలో పీటీఎం సమావేశాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. పిటీఎం సమావేశాలకు ప్రతి పేరంటూ ఆ హాజరై తమ పిల్లల ప్రగతికి తగిన సలహాలు సూచనలు ఇచ్చి పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. అనంతరం సెక్టోరియల్ అధికారి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో కలమడుగు కు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఈ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, భారతదేశానికి సమర్థవంతమైన పౌరులను అందించే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ విజయ్ కుమార్, పాఠశాల హెచ్ఎం కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మాట్లాడుతున్న డిఈఓ.యాదయ్య



మాట్లాడుతున్న డిఈఓ.యాదయ్య →

## బాసర ట్రిపుల్ ఐటీ సమస్యలను పరిష్కరించాలని ముధోల్ ఎమ్మెల్యేకు విన్నపం



**భైంసా టౌన్,నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

ప్రతిష్టాత్మకమైన,ఉన్నతమైన విద్యను అభ్యసించి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఉద్దేశంతో ఎంతోమంది విద్యార్థినీ,విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీ సీటు రావాలని కోరుకుంటారు.కానీ ప్రస్తుతం గత కొద్ది సంవత్సరాలుగా ఎన్నో ఆత్మహత్యలు,ర్యాగింగ్ లు, ఫుడ్ పాయిజన్ కేసులు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల రెండు రోజుల కిందనే స్వాతి ప్రియ అనే అమ్మాయి కళాశాలలో ఆత్మహత్య చేసుకున్న విషయము అందరికీ తెలిసినదే.తమ పిల్లలు ఎంతో ఉన్నత స్థాయికి ఎదుగుతారు అని ఉప్పొంగిపోతున్న తల్లిదండ్రుల యొక్క ఆశలు అడియాశలవుతున్నాయి. విద్యార్థులు పిట్టల్లాగా రాలిపోతూనే ఉన్నారు.ఈ సందర్భంగా "సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్"ఆర్గనైజేషన్ సభ్యులు ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ను కలిసి వినతి పత్రం అందించారు.అదేవిధంగా విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాబోయే శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో ఇలా జరగడానికి గల కారణాలు ఏమిటో తెలుసుకోవాలని ఎమ్మెల్యేకు తెలిపారు.అలాగే ఏబీవీపీ విద్యార్థులపై జరిగిన దాడిపై తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడము జరిగినది. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి,నిర్మల్ జిల్లా డైరెక్టర్ ఠాగూర్ దత్తు సింగ్,ముధోల్ తాలూకా వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజీ, భైంసా మండల డైరెక్టర్ ఆడేల్లి సాయికిరణ్,బైంసా మండల వైస్ చైర్మన్ టి.వెంకటేష్,కుబీర్ మండల వైస్ చైర్మన్ జి.సాయినాథ్ ఉన్నారు.

## ఆరోగ్య పాఠశాల ప్రారంభోత్సవాలు



**గుడిహత్నూర్,14నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

గుడిహత్నూర్ మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలతోషంలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ప్రారంభించారు ఇటీవల జిల్లా కలెక్టర్ సమావేశంలో సూచించిన విధంగా కార్యక్రమాలను రోజువారిగా విద్యార్థులు చేపట్టవలసిన పనుల వివరాలను తెలిపే ఫ్లెక్సీలను ప్రధానోపాధ్యాయుడు గోపాల్ సింగ్ తిలావత్ ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ అన్ని పాఠశాలలో విద్యార్థులను వ్యాధులు బారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవనశలిని అలవాటు చేసేందుకు విద్యార్థులు ఆత్మవిశ్వాసం సామాజిక నైపుణ్యం పెంచడమే కోసమే రూపొందించిన ఈ కార్యక్రమం ఆరోగ్యం పాఠశాల ప్రతి సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత ప్రతిమంగళవారం పోషకాహారం ఆహ్వాన ప్రతి బుధవారం ఒత్తిడి నివారించుకుని మార్గాలు ప్రతి గురువారం డ్రగ్స్ కు దూరంగా ఉండటం ప్రతి శుక్రవారం కాలను గత వ్యాధులు నివారణ ప్రతి శనివారం వ్యక్తిగత వికాసం ఈ ఆరు సూత్రాల పై విద్యార్థులు అవగాహన కలిగించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మూడ్రోజులు సోయాబీన్ కొనుగోలు బంద్

**నేరడిగొండ నవంబర్14, సూర్య మేజర్ న్యూస్**



సోయాబీన్ నిలువలు అధికంగా రావడం వలన సోయాబీన్ కొనుగోలు తాత్కాలికంగా మూడు రోజులు నిలిపివేయడం జరుగుతుందని పీఏసీఎస్ సిఈఓ భూషణ్ మార్కెట్ సెంటర్ ఇంచార్జి పేర్కొన్నారు.గురువారం రోజున విలేకరులతో మాట్లాడుతూ నెరడిగొండ మండల పరిధిలోని మార్కెట్ యార్డులో సోయాబీన్ పేరుకుపోయినందుకు ఈ నెల తేదీ15 నవంబర్ 2024 శుక్రవారం నుండి 17 నవంబర్ 2024 ఆదివారం రోజు వరకు సోయాబీన్ కొనుగోలు బంద్ పాటించడం జరిగింది.సోయాబీన్ నిలువలు అధికంగా రావటం వలన సోయబిన్ కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేశారు.తిరిగి 18/11/2024 సోమవారం నుండి యధాతథంగా కొనుగోలు జరపడం జరుగుతుందని,ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించీ సహకరించాలని పేర్కొన్నారు.

## కార్తీక మాసం ప్రత్యేక బస్సులు

**నిర్మల్ నవంబర్ 13, సూర్య మేజర్ న్యూస్**

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శుక్ర,శని,ఆది,సోమవారాలు ఈ నెల 15 తేదీ నుండి 18, తేదీ వరకు వేములవాడ కు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. ఉదయం 7 గం.లకు బయలుదేరి వేములవాడకు ఉద 10.15 కు చేరుకుంటుంది.తిరిగి మధ్యాహ్నం 1గం.లకు వేములవాడ నుండి బయలుదేరి సాయంత్రం 4.15 ని.లకు నిర్మల్ చేరుకుంటుంది. ఛార్జి పెద్దలకు 260/-పిల్లలకు 140/- రూ.లు ఉంటుందని నిర్మల్ పట్టణ ,,పరిసర ప్రాంతాల శివ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని డిపోమేనేజర్ తెలిపారు.





## ఐఐఐటి వైస్ ఛాన్సలర్ కమిటీల విద్యార్థులతో సమావేశం - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థి ఆత్మహత్య చాలా బాధాకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐఐఐటీ



బాసర కళాశాల సమావేశ మందిరంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ తో కలిసి ఆమె 17 కమిటీల విద్యార్థులతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధాకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులంతా సానుకూల దృక్పథంతో ఉండాలని ఉండాలని, సమస్యలు ఏమైనా ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో కష్టపడి చదివి 10/10 సాధించి ఐఐఐటీ లో ప్రవేశాలు పొందారని, ప్రతిభ చూపి కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. గతంలో ఇక్కడ చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. బాసర ఐఐఐటీ కి మంచి గుర్తింపు ఉందని విద్యార్థులంతా ఐక్యమత్యంతో ఉండి ఉన్నతంగా ఎదిగి గుర్తింపును నిలబెట్టాలని కోరారు. అనంతరం స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్లో గల ఆడిటోరియంలో పియుసి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. మనిషి జీవితంలో హెచ్చుతగ్గులు ఉంటాయని, ధైర్యంగా అధిగమించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. నూతన ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు అంకురార్పణ చేసే విధంగా మన ఆలోచన విధానం ఉండాలని పేర్కొన్నారు. జిల్లా వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు ప్రొఫైల్ యాప్ను రూపొందించాలని కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు సూచించారు. ప్రతిభతో రాణించేందుకు తగిన ప్రణాళికలను రచించుకోవాలని పేర్కొన్నారు. మన ఆలోచన విధానమే మనకు మార్పుకు నాంది పలుకుతుందని తెలియజేశారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఒకరికొకరుగా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకెళ్లాలని విద్యార్థులకు కలెక్టర్ కోరారు.

వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ గత నెల నుండి తీసుకున్న చర్యలను ప్రస్తావించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉద్యోగులు పరిపాలన అధికారులు ప్రభుత్వ సహకారాలతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి, అసోసియేట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ నాగరాజు, వివిధ విభాగాల అధికారులు, క్యాంపస్ చీఫ్ సెక్రటరీ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, తహసిల్దార్ పవన్ చంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రైతులు ధాన్యం కొనుగోలు

## కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్

**మందమర్రి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని, నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రైతులను కోరారు. గురువారం మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామ



పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గిట్టుబాటు ధర వచ్చేలా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలకు, రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని,రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. సన్న రకం గ్రేడ్ ఏ వరి ధాన్యానికి క్వింటాల్ కి ప్రభుత్వం 500 బోనస్ చెల్లిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్ముకొని రైతులు అధిక లాభాలు ఆర్జించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలో మంజూరైన సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సహకార సంఘం చైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు, వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఎంపీడీఓ రాజేశ్వర్, ఏఈఓలు ముత్యం తిరుపతి, కనకరాజు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు..

## సన్న వడ్లకు 500 రూపాయల బోనస్

**ఉట్నూర్,14నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దే అమ్మకాలు చేపట్టాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.గురువారం ఉట్నూర్ మండలంలోని కొత్తగూడ(చెక్ పోస్ట్),దంతనపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.తక్కువ ధరల్లో పంటలను అమ్ముకూడదని, ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే అమ్మాలని సూచించారు.దళారుల నమ్మి మోసపోవద్దన్నారు.అధికారులు కొనుగులు కేంద్రాల నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు.రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పాత్రికేయ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న విలేకరులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**మందమర్రి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ పాత్రికేయ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న విలేకరులందరికీ ప్రభుత్వ ఇళ్ల స్థలాలు కేటాయించాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి పట్టణంలోని పాత్రికేయులు విజ్ఞప్తి చేస్తూ



గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని, తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి విలేకరులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని అన్నారు. గత రెండు దశాబ్దాలకు పైగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతు సమాజానికి సేవలు అందిస్తున్నామని, నిరుద్యోగులమైన మేము సొంత నివాసాలు లేక అద్దె ఇళ్లలో కొనసాగుతు, పేదరికంలో మగ్గుతూ దుర్భర జీవనం కొన సాగిస్తున్నామని అన్నారు. కనీస నివాసం లేని నిరుపేద కుటుంబాలకు ఇంటిని అందజేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి పథకంలో జర్నలిజాన్ని నమ్ముకుని పనిచేస్తున్న ప్రతీ పాత్రికేయ కుటుంబానికి, ఇంటి స్థలంతో పాటు, ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలనీ వారు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పాత్రికేయులు బూర్ల రాజ్ కుమార్, రామోజు సంతోష్ చారి, చిలుక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**మందమర్రి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని సింగరేణి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని రంగాల్లో దేశ పురోగాభివృద్ధిలో బాలలు భాగస్వామ్యం కావాలని, మహనీయుల ఆశయాలు, ఆలోచనలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలని, పౌరులు భావితరాల అభివృద్ధికి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దేశాన్ని తీర్చిదిద్దేందుకు మంచి లక్ష్యలతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. బాలల ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఫ్యాషన్ డ్రెస్ కాంపిటీషన్, దేశ నాయకుల వేషధారణ చేపట్టారు. ఈ ఆటల పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## అందమైన కొండపై విద్యార్థుల వన భోజనం

**తలమడుగు నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్:**
తిరుమల ఏడుకొండల స్వామి గా ఇక్కడి ప్రజలు పిలుచుకుని బరంపూర్ గుట్ట పై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ కొండలు పచ్చని చెట్లతో కనుచూపుమేరన అందమైన అనుభూతిని కనువిందుపరిచే ప్రాంతం ఈ ప్రాంతాన్ని చూడడానికి జిల్లా వాసులే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి సైతం టూరిజం ప్లేస్ గా మారిపోయింది. కార్తీక మాసం ఆలయమంతా సందడి వాతావరణం నెలకొంది అందులో భాగంగా గురువారం రోజు చిల్డ్రన్స్ డే వీటిని పురస్కరించుకొని





తలమడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు ఆ కొండపై పిక్నిక్ తీసుకెళ్లడంతో ఎటు చూసినా చిన్నారులతో ఆ విద్యార్థులతో ఆలయంలోని పాఠశాల ఉందేమో అన్నంత గొప్పగా చూసే దినాలకు కనువిందుగా ఆ విద్యార్థులకు పక్కన అందాలు ముందర వెంకటేశ్వర స్వామి పక్కన చదువు నేర్పే గురువులు అంతా ఒకే దగ్గర కావడంతో సంతోషంగా పిక్నిక్ ను విద్యార్థులు ఆనందంగా ఆహ్లాదకరంగా గడిపారు. రకరకాల పిండి వంటలతో వన భోజనం చేసి స్వామి వారి గురించి ఆ నేచర్ గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పాఠశాలకు దూరమైన ఆలయానికి దగ్గరైనందుకు చదువుతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించే అనుభూతిని అందించినందుకు ఉపాధ్యాయులకు సైతం విద్యార్థులు వాళ్ళ ఆనందాలను పంచుకున్నారు. విద్యార్థులతో పాటు మండల ఎంఈఓ వెంకట్ రావు ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి మురళీధర్ రాజేందర్ సుమలత రాకేష్ నగేష్ రవీందర్ కుమార్, సంతోష్ చంద్రమ్మ సౌందర్య అతవుల్లఖాన్ స్వప్న శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు పై దాడి చేసిన వారి ని కఠినంగా శిక్షించాలి -జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి.

**మంచిర్యాల టౌన్, నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాలనా అధికారి కార్యాలయం లో వికారాబాద్ జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్,ఇతర ఉన్నతాధికారులపై జరిగిన దాడులను ఖండిస్తూ తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు గురువారం మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ మోతీలాల్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన విరామ సమయం లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమేనని,ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలకు మేలుచేసే వారనీ,వారిపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి,టీఎన్జీవో కార్యదర్శి రాంమోహన్ భూపాల,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపూరావు,టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య,జిల్లా ట్రెస్సా అధ్యక్షులు శ్రీనివాస్ దేశ్పాండే,మంచిర్యాల పట్టణ టీఎన్జీవో అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యవర్గ సభ్యులు రామ్ కుమార్,ఇతర జేఏసీ నాయకులు,జిల్లా పాలనాధికారి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాలుగోనారు.




## మెట్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి పదో వార్డు క్యాతనపల్లి ఆర్ఓబి పై ఓవర్ బ్రిడ్జికి క్యాతనపల్లి, కుర్మపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం 15 లక్షల వ్యయం తో ఫ్లైఓవర్ ఎక్కడానికి మెట్ల నిర్మాణం కి గురువారం



ఉదయం భూమి పూజ చేసిన చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజు,10వ వార్డ్ కౌన్సిలర్ పనస రాజు, 7వ కౌన్సిలర్ పోలం సత్యం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,టీపీసీసీ కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మహంకాళి శ్రీనివాస్,అబ్దుల్ అజీజ్,గాండ్ల సమ్మయ్య,గోపు రాజం,కౌన్సిలర్లు పార్వతి విజయ,బొద్దుల రమ్య-ప్రేంసాగర్,కొక్కుల స్రవంతి, సత్యనారాయణ, ఎల్పుల సత్యం, పలిగిరి కనక రాజు, భైర మల్లేశం, నక్క శ్రీనివాస్, పుల్లురి కళ్యాణ్, నేరెళ్ళ చంద్రయ్య, కట్ల రమేష్ , కుర్మా సురేందర్,వేల్పుల స్వామి, అందుగుల మల్లేష్, గొల్లపల్లి మహేందర్, దొరిశెట్టి ప్రసాద్, కదారి కుమారస్వామి, పందిరి లింగయ్య, రాం సాయి, నాగుల శారద , కార్యకర్తలు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహ దినోత్సవం సందర్భంగా పరీక్షలు

**శ్రీరాంపూర్, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**
ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో, పనిచేస్తున్న



ఉద్యోగులకు, డయాబెటిస్ స్క్రీనింగ్ క్యాంపును ఆర్కే 8 డిస్పెన్సరీ లొ డివై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించినారు.ఈ స్క్రీనింగ్ క్యాంపులో 161 మంది ఉద్యోగులు, మధుమేహ వ్యాధి పరీక్షలు చేయించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అరవిందరావు డివై పిఎం దేవేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నైతిక అభ్యాసం, సామాజిక విలువలపై విద్యార్థులకు అవగాహన

**మందమర్రి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**
నైతిక విలువలు పెంపొందించడానికి, సమాజంలో చురుకైన సామర్థ్యాలను పెంచేందుకు విద్యార్థులకు నైతిక అభ్యాసం, సామాజిక విలువలపై వుయ్ దా వాయిస్ ఆఫ్ ది పీపుల్ ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని మోడల్ పాఠశాల, ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు గురువారం నైతిక అభ్యాసం, సామాజిక విలువలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను మోడల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. బాలల దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఫ్యాషన్ డ్రెస్ కాంపిటీషన్, దేశ నాయకుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నిమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కలెక్టర్ పై దాడిని ఖండిస్తూ ప్రభుత్వ యంత్రాంగం నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మందమర్రి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**
వికారాబాద్ జిల్లా దుద్యల మండలం లగిచెర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ మండలంలోని ప్రభుత్వ యంత్రాంగం నల్ల బడ్జీలు



ధరించి నిరసన చేపట్టారు. ఈ మేరకు మండల ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు అందరూ గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల మీద దాడులు చేయడం హేయమైన చర్యగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజా సేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన అవసరం బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు భద్రత కల్పించాలని కోరారు. ఇటువంటి ఘటన వల్ల అభద్రతా భావన కలుగుతుందని, ఈ దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి దాడులు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**పెంబి, నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్:**
రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి



ఒక్కరూ కృషి చేయాలనీ బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అంజి కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. బీజేపీ పార్టీ క్రియా శీల సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్,జిల్లా నాయకులు చైతన్య,మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు పుప్పాల రవి,నాయకులు జాదవ్ సుదర్శన్, ప్రకాష్, నగేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన అయ్యప్ప స్వాములు

**రామకృష్ణాపూర్, నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్.**
మండల దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములు పది మంది అయ్యప్ప స్వాములు వారి గురుస్వామి విత్తనాల రమేష్ కుమారుని జన్మదినం పురస్కరించుకొని మంచిర్యాల గవర్నమెంట్ హాస్పిటల్ నందు నిర్వహిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు గురువారం రక్త దానం చేసారు.ఈసందర్భంగా అకినపల్లి సురేష్ స్వామి మాట్లాడుతూ.. సమయానికి రక్తం అందక ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే సదుద్దేశంతో మాబృందం సభ్యులందరం ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి రక్త దానం చేస్తున్నాము అన్నారు, రక్త దానం పట్ల అపోహలు వీడి వీలైనంత ఎక్కువమంది యువత ముందుకు వచ్చి రక్త దానం చేసి తలసేమియా,సికిల్ సెల్ వ్యాధి గ్రస్థులకు అండగా ఉండాలని వారు కోరారు.

